
PRAJA SANKALPAM బుధవారం, 25 నవంబరు 2026 మారో ప్రజా సంకల్పం 3

# టీడీపీ డీఎన్‌ఏ రౌడీయిజం!

## టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకుల రౌడీయిజం ఇదిగో..




### వాళ్లు బూత్‌లోకి రావద్దు:

మనకి ఏం కావాలో అది చేయొచ్చు. కాళ్లు, కీళ్లు ఇరగ్గొట్టిస్తా చెప్తా ఉండా. అలాంటి వాళ్లు ఎవరైనా ఉంటే మాత్రం ఏరేస్తా. అది కూడా నేను ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తున్నా పోలీసు వాళ్లకి. డీఎస్పీ వచ్చి కూర్చుంటాడు. జాగ్రత్తగా మీరు ఎలక్షన్ చేయండి. వాళ్లు పూర్తిగా బూత్‌లోకి రావద్దు. మీరు నీతి నిజాయితీ చూపిస్తే, అవతల క్యాండిడేట్ పూర్తిగా రావద్దు, నామినేషన్ వేయొద్దు. మీరు ఎట్లా చేస్తారో నాకు తెలియదు. మీకు ప్రొటెక్షన్ కావాలంటే చెప్పండి, నేను పంపిస్తా.

- వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ



### మాకు ఓటు వేయకపోతే ఉద్యోగాలు పోతాయ్

బీజేపీ అభ్యర్థికి ఓట్లు వేయకపోతే ఉద్యోగాల నుంచి తొలగిస్తాం.. అనంతపురం మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మంత్రి సత్యకుమార్ ప్రలోభాలు.. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పిలిపించి బెదిరింపులు.. కాంట్రాక్ట్ ఉద్యోగులను స్వయంగా మంత్రి వద్దకు తీసుకెళ్లిన అనంతపురం జీజీహెచ్ ఆర్ఎంఓ హేమలత.. మంత్రి సత్యకుమార్ అధికార దుర్వినియోగం పై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి.

- మంత్రి సత్యకుమార్ యాదవ్

### నిన్ను చంపేయాల్సింది.. నామినేషన్ వేస్తే నీ కర్మ..

- బీసీ నేత విజయభాస్కర్‌పై దాడివేసి బలవంతంగా మంత్రి వద్దకు తీసుకెళ్లిన టీడీపీ మూకలు


విజయభాస్కర్

సాక్షి, టాస్క్‌ఫోర్స్: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అన్నమయ్య జిల్లా రాయచోటిలో తెలుగుదేశం పార్టీ మూకలు రెచ్చిపోయాయి. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, బీసీ నేత విజయభాస్కర్ శుక్రవారం కౌన్సిలర్‌గా నామినేషన్ వేసేందుకు అవసరమైన పత్రాల కోసం గురువారం తహసీల్దారు కార్యాలయానికి వెళ్లగా.. విషయం తెలుసుకున్న టీడీపీ

### నామినేషన్ వేస్తే తీవ్ర పరిణామాలు

రాయచోటికి చెందిన వైయస్సార్‌సీపీ బీసీ నేత విజయభాస్కర్ వ్యవహారం చూస్తే.. కౌన్సిలర్‌గా నామినేషన్ వేయడానికి పత్రాల కోసం తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లిన తనపై టీడీపీ పర్టీయులు దాడిచేసి మంత్రి దగ్గరకు తీసుకెళ్లారని, అక్కడ నామినేషన్ వేస్తే పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని బెదిరించారు. 'ఎదుటివాడు నిలబడకూడదు' అని తర్వాత సభలో ప్రకటించిన మంత్రిని ఆ మాటకు అర్థమేమిటని అడగాల్సిన బాధ్యత ముఖ్యమంత్రికి లేదా?

- బీసీ నేతకు టీడీపీ బెదిరింపులు

### వేరే వాళ్లను నామినేషన్ వేయనిచ్చే ప్రసక్తే లేదు

- టీడీపీ నేత బొమ్మిరెడ్డిపల్లె సుబ్బారాయుడు


మాట్లాడుతున్న సుబ్బరాయుడు

### గూండాయిజం చేస్తాం.. చెడ్డపనులు చేస్తాం

ఈ ఊరోడు ఒకడు మొన్న వడ్డిపల్లిలో కూర్చొని ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం అంటున్నాడు. లేయ్.. నా కొడకా రేయ్.. రేయ్ వీరాంజనేయులుగా.. నీ ఊర్లో సువ్వన్నా ఉండాల, నేనన్నా ఉండాల నా కొడకా.. తప్పదు నాకొడకా.. మాది రామరాజ్యం రా. మేమే గూండాయిజం చేసుంటే నీ ఒంటిమీద గుండీ కూడా ఉండేది కాదు. ఈరోజు నుంచి గూండాయిజం చేస్తాం. ఎవడిని పిలుచుకొచ్చుకుంటావో పిలుచుకో. ఆత్మకూరుకు వచ్చి ఇంక 300 మీటర్లు వచ్చి ఉంటే మీరు రిటర్న్ పోరు నా కొడకల్లారా. రేయ్.. వీరాంజనేయులుగా నీకు మాత్రం బడితపూజ చేస్తా. నేను చెడ్డ పనులు చేపిస్తా ఇప్పుడు.

- పరిటాల సునీత అనుచరుడి అరాచకం

### కష్టపడి రిగ్గింగ్ చేసినా ఫలితం లేదు

ఈరోజు సోదనపల్లి పంచాయతీలో టీవీల్లో, పేపర్లలో అంతా వచ్చింది. అక్కడ రిగ్గింగ్ జరిగిందని. అంత కష్టపడి అంత చేసినా సరే మాకు ఈరోజు ఏం మేలు జరుగుతోంది?

- శింగనమలలో టీడీపీ నేత



### వెల్దుర్తిలో అరాచకాలు

కర్నూలు జిల్లా వెల్దుర్తిలో టీడీపీ నేత బొమ్మిరెడ్డిపల్లె సుబ్బరాయుడు మరో అడుగు ముందుకేశారు. ఇతర పార్టీలవారిని నామినేషన్లు వేయనిచ్చే ప్రసక్తే లేదంటూ, ఎంపీడీఓ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులు కాపలా ఉండాలని పిలుపిచ్చినట్లు బయటకొచ్చింది. పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు పాల్గొన్న సమావేశంలోనే ఈ మాటలు వచ్చాయి. ప్రభుత్వ కార్యాలయానికి ఎవరు రావచ్చో పార్టీ సమావేశంలో నిర్ణయిస్తే, లోపల కూర్చున్న ఎన్నికల అధికారికి తన అధికారాన్ని వినియోగించే అవకాశం ఎక్కడిది?

### తాడేపల్లిలో టీడీపీ కవ్వింపు చర్యలు

తాడేపల్లిలో వ్యవహారం మరో రూపంలో కనిపించింది. మంగళగిరి-తాడేపల్లి ఎన్నికల ప్రచారంలో వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం ఎదురుగా వాహనాలు నిలిపి, కూటమి అగ్రనేతల పాత హెచ్చరికలను డీజేల ద్వారా వినిపించారు. ఓటు అడగడానికి వెళ్లాల్సింది ప్రజల గుమ్మం దగ్గరకు. ప్రత్యర్థి కార్యాలయం ఎదురుగా నిలబడి పాత బెదిరింపులను పెద్ద శబ్దంతో వినిపించడంలో ఓటరుకు చెప్పదలచుకున్నది ఏంటి?

### వ్యవస్థలు కళ్లు తెరవాలి

గూండాయిజమే చేస్తామంటూ, రౌడీయిజమే మా నైజమంటూ పేట్రేగిపోతున్న టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకుల తీరును ప్రజలు గమనించాలని మేధావులు సూచిస్తున్నారు. వ్యవస్థలు ఇప్పటికైనా కళ్లు తెరవాలని మేధావులు కోరుతున్నారు. వెన్నుపోటు పార్టీకి ఎన్నికల్లో పోటీ అంటే ఇంత భయమెందుకని ప్రశ్నిస్తున్నారు. ప్రత్యర్థి పార్టీపై ఈ దౌర్జన్యకాండ ఏంటి? హూంకరింపులేంటని నిలదీస్తున్నారు. ప్రజాస్వామ్యంలో పోటీ చేసే స్వేచ్ఛ ప్రతి ఒక్కరికీ ఉంటుందని, దాన్ని హరించే హక్కు ఏ ప్రభుత్వానికీ, వ్యవస్థకూ లేదని స్పష్టీకరిస్తున్నారు. పచ్చస్వామ్యం రాష్ట్రానికి, యువత భవిష్యత్తుకు తీవ్ర ప్రమాదమని కుండబద్దలు కొడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ గూండాయిజం వీడియోలు చర్చనీయాంశమయ్యాయి. ఇలాగే దాష్టీకాలు కొనసాగితే రేప్పొద్దున ఎన్నికలనేవి ఉండవని, ఎవరి బలప్రదర్శన వాళ్లు చేసే పరిస్థితి వస్తుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. టీడీపీ నేతల రౌడీయిజం హెచ్చరికలను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని, తగిన సమయంలో వారికి బుద్ధి చెబుతారని విశ్లేషకులు చెబుతున్నారు.